# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.29.04.2021.**

## "రెమిడిసివర్ ఇంజక్షన్లను అధిక ధరకు విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీస్"

కరోనా సెకండ్ వేవ్ మహమ్మారి విస్తృతంగా వ్యాప్తి చెంది ఎక్కువ మంది కరోనా బారిన పడి ఆక్సిజన్ అందక ప్రజలు తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్న తరుణంలో ప్రజల ప్రాణాలను రక్షించే క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందుబాట్లోకి తెచ్చిన రెమిడిసివర్ ఇంజక్షన్లను కొందరు వ్యక్తులు అక్రమ మార్గం గుండా ఎటువంటి బిల్లులు లేకుండా మార్కెట్‌లో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారికి అందిన సమాచారం మేరకు విజయవాడ టాస్క్‌ఫోర్స్ వారి ఆధ్వర్యంలో విస్తృత దాడులు నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. డా॥ శ్రీ కె.వి.శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో ఏ.సి.పి.లు శ్రీ జి.వి.రమణ మూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ మరియు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.కృష్ణమోహన్ మరియు వారి సిబ్బందితో ది.29.04.2021వ తేదీన ఉదయం సమయంలో గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బందరు రోడ్, గాయత్రి హాస్పిటల్ ఎదురు గల కృష్ణా గీ స్వీట్ షాప్ ఎదురుగా ఐదుగురు వ్యక్తులను మరియు సిప్లా కో కంపెనీ రెమిడిసివర్ 1-ఇంజక్షన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు**:

1) విజయవాడ, పటమటకు చెందిన మిరియాల శ్రీనివాసరావు.
2) విజయవాడ, దేవినగర్‌కు చెందిన కోతల కళ్యాన్.
3) విజయవాడ, దేవినగర్‌కు చిట్టూరి మోక్షిత్.
4) గుంటూరు, పెద్ద కాకానికి చెందిన అల్లరి సుప్రియ.
5) గంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, పెదపాక గ్రామానికి చెందిన యలమాటి వంశీ

**అరెస్ట్ కావసిన నిందితుడు**:

6) ఆల్‌బర్ట్.

విచారణలో..... పై నిందితులలో అల్లరి సుప్రియ ఫార్మాసిస్ట్‌గాను, వంశీ వార్డు బాయ్‌గా గాయత్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పని చేస్తున్నారు. అల్‌బర్ట్ అను అతను గతంలో గాయత్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు రెండు నెలలు కోవిడ్ శాంపిల్స్ కలెక్షన్ పని చేసి మాని వేసినాడు. ప్రస్తుతం గాయత్రి హాస్పిటల్‌లో కోవిడ్ వైద్యం పొందుతూ చనిపోయిన వారి వద్ద మిగిలిన రెమిడిసివర్ ఇంజక్షన్‌లను వీరు వాటిని బయట అధిక ధరకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ది.29.04.2021వ తేదీన ఉదయం సమయంలో ఆల్‌బర్ట్ చెప్పిన ప్రకారం సుప్రియ మరియు వంశీ ఇద్దరు అల్‌బర్ట్‌కు పరిచయం వున్న మోక్షిత్, కళ్యాన్‌లకు సిప్లా కో కంపెనీ రెమిడిసివర్ 1-ఇంజక్షన్‌ను రూ.30,000/-లు నగదును తీసుకుని ఇవ్వడం జరిగింది.

అనంతరం మోక్షిత్, కళ్యాన్‌లు యూనియన్ హాస్పిటల్‌లో పనిచేసే శ్రీనివాసరావుతో కలసి రెమిడిసివర్ ఇంజక్షన్‌ను రూ.45,000/-గాయత్రి హాస్పిటల్ ఎదురుగా గల కృష్ణా గీ స్విట్ షాపు ఎదురుగా విక్రయిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసు వారికి రాబడిన సమాచారం మేరకు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సిప్లా కో కంపెనీ రెమిడిసివర్ 1-ఇంజక్షన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ నేరానికి పాల్పడిన ప్రధాన నిందితుడు అయిన ఆల్‌బర్ట్ అదుపులోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.

అనంతరం పట్టుబడిన నిందితులను తదుపరి దర్యాప్తు నిమిత్తం గవర్నర్‌పేట పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

-- xx --